## విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

హనుమకొండ, ఏప్రిల్ 25: హనుమకొండ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్ ఆపరేషన్ డీఈ జీ సాంబరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనుల్లో భాగంగా శనివారం వడ్డేపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు చర్చి జంక్షన్, బాలయ్య హోటల్ ఏరియా, రాఘవేంద్ర నగర్, స్నేహనగర్, భవానీనగర్, సూర్య హస్పిటల్ ఏరియా, వడ్డేపల్లి, టీచర్స్ కాలనీ ఫేస్ –2, విజయ్‌పాల్ కాలనీ, పీజీఆర్ అపార్ట్‌మెంట్స్, సిద్ధార్థనగర్, ప్రశాంత్‌నగర్ ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వివరించారు.

## వేసవి క్రీడాశిక్షణ దరఖాస్తుకు 28వరకు పొడిగింపు

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 25: జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించే వేసవి క్రీడాశిక్షణకు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 28 వరకు గడువు పెంచినట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి గుగులోత్ అశోక్‌కుమార్ తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు పెంచినట్లు పేర్కొన్నారు. వేసవి క్రీడాశిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తులను హనుమకొండ స్పోర్ట్స్ అథారిటీ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా 25 క్రీడాంశాల్లో క్రీడాశిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 30వ తేదీ సాయంత్రం 4గంటలకు బాస్కెట్‌బాల్ కోర్టులో వేసవిశిక్షణ శిబిరాల ప్రారంభోత్సవం ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 97046 69637 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

## ఎమ్మెస్సీ పరీక్షలు జూన్ 6కు రీ షెడ్యూల్

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 25: కేయూ ఎమ్మెస్సీ (ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ) మూడో సంవత్సరం (ఆరో సెమిస్టర్) పరీక్షలు జూన్ 6కు రీ షెడ్యూల్ చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. విభాగాలు ప్రయోగ పరీక్షలను ఏప్రిల్ 30వ తేదీలోగా పూర్తిచేయాలని సూచించారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వీసీ ప్రతాప్‌రెడ్డి

## ఎంకాం ఎంట్రెన్స్ కోచింగ్‌కు పోస్టర్ల ఆవిష్కరణ

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 25: ఎంకాం–2025 స్టేట్ లెవెల్ ఫ్రీ ఆన్‌లైన్ పీజీ ఎంట్రన్స్ కోచింగ్ పోస్టర్లను వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ కే.ప్రతాప్‌రెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ ఆన్‌లైన్ ఫ్రీ ఎంట్రెన్స్ కోచింగ్‌ను కరీంనగర్ ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలతో సంయుక్తంగా మే 26 నుంచి నిర్వహిస్తున్నట్లు కేడీసీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రాజారెడ్డి తెలిపారు. మరిన్ని వివరాలు 99892 92372లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు. డీ రాజశేఖర్, అనిల్‌కుమార్, జీ శ్రీనివాస్, మహమ్మద్, యాకుబ్, జీ చిన్నా, కే కుమార్, ఎం రవికుమార్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సమ్మర్ స్పెషల్ ఆఫర్**

★శ్రీ శైలి బ్యూటీ పార్లర్ Only అడ్మిషన్ ఫీ 2,000/- with సర్టిఫికెట్ ఫ్రీ, బ్యూటీషన్, మగ్గం వర్క్ కోర్స్ నేర్పించబడును. వెంటనే సంప్ర: Call Me: 9989060668.
NTW-15698

**WANTED**

★MS Office & Multimedia Teaching చేయుటకు Trainer (Full Time / Part Time) కావలెను. Monthly Salary Rs. 15,000/-. Vidyarthi Computers. Cell: 6309013619
NTW-6586

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

# ఉప్పెనలా తరలాలి

- బీఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో మైలురాయి
- బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వినయ్‌భాస్కర్
- ఇంటింటా ప్రచారం, బైక్ ర్యాలీ
- పలుచోట్ల పోస్టర్ ఆవిష్కరణ



ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు వినయ్‌భాస్కర్

వరంగల్/ మట్టెవాడ, ఏప్రిల్ 25: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు, పార్టీ శ్రేణులు ఉప్పెనలా తరలిరావాలని పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. రజతోత్సవసభ విజయవంతం చేయాలంటూ శుక్రవారం నగరంలోని భద్రకాళి జంక్షన్ నుంచి పాపయ్యపేట చమన్ వరకు కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు దాస్యం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం 29, 11 డివిజన్లలో మాజీ కార్పొరేటర్ వద్దిరాజు గణేశ్, డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదంత్‌తో కలిసి బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం, బైక్ ర్యాలీ నిర్వహించారు. తొలుత బొడ్రాయి వద్ద బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ అవలంబిస్తున్న రైతు వ్యతిరేకత, ప్రజా వ్యతిరేకత విధానాలను బీఆర్ఎస్ కార్యకర్త ప్రజలకు వివరించి సభకు తరలి వచ్చేలా చూడాలన్నారు. రాబోయే రోజులు బీఆర్ఎస్ పార్టీవేనని చెప్పారు. చరిత్రలో మైలురాయిగా నిలిచే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. మాజీ కార్పొరేటర్ వద్దిరాజు గణేశ్, 29వ డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్, ఎండీ షఫీ, రాచర్ల రాము, గట్టు చందు, తాళ్లపల్లి రమేశ్, పూజారి కుమారస్వామి, మాల్వరాజు, భీమరాజ్, బొమ్మకంటి క్రాంతి, తైసిన్ అక్బర్, ముజీబ్, జావిద్, మైదం కరుణాకర్, గొర్రె అరుణ్, బుస శేఖర్, సతీష్, పూజారి సారంగపాణి, 11 డివిజన్ నుంచి మాల కుమ్మరి పరశురాములు, ప్రదీప్, అయేషా ఫాతిమా పాల్గొన్నారు.

### ఇంటికొకరు తరలిరావాలి

పరకాల: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఇంటికొకరు తరలి రావాలని పార్టీ సీనియర్ నాయకుడు, మలిదశ ఉద్యమకారుడు చందుపట్ల సాయితిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని 15వ వార్డులో ఇంటింటికీ తిరుగుతూ స్థానికులను సభకు ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇంటి పార్టీ బీఆర్ఎస్ అని, బీఆర్ఎస్‌తోనే తెలంగాణ రాష్ట్ర కల సాకారమైందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 ఏళ్లు అవుతున్నందున జిల్లాలోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గం నుంచి వేలాది తరలిరావాలని పిలుపునిచ్చారు. మాజీ కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్, నాయకులు హాజీమియా, గణేశ్, రోష్ణ, ఉమ, రమ పాల్గొన్నారు. కాగా, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ముస్కె రాము విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు బీఆర్ఎస్ రజతోత్సవ సభకు రామదండులా కదిలి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ముస్కే రాము అన్నారు. పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం స్వర్ణ యుగంగా వర్ధిల్లిందని, కానీ కాంగ్రెస్ ఏడాదిన్నర కాలంలోనే అంధకారం చేసిందన్నారు.

### రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

ఆత్మకూరు : బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పెద్దాపురంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు రాయరాకుల రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రజతోత్సవ సభకు మండలం నుంచి వేలాదిగా తరలాలన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. రజతోత్సవ మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. మాజీ సర్పంచ్ సావురే కమల రాజేశ్వర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు నాగనబోయిన సాంబయ్య, మాజీ ఉపసర్పంచ్ కక్కెర్ల సుధాకర్, బత్తిని వంశీగౌడ్, సమిండ్ల రాజ్‌కుమార్, కందికొండ నరేశ్, ఎలుకటి బాలరాజు, వనపర్తి ప్రదీప్,కొత్త భిక్షపతి పాల్గొన్నారు.

### రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ

శాయంపేట: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గాజె రాజేందర్ శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం, మాజీ ఎంపీటీసీ గడిపె విజయ్‌కుమార్, శాయంపేట మాజీ ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్‌తో కలిసి రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ రజతోత్సవ సభకు ఉప్పెనలా కదలి రావాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు దైనంపల్లి కరుణ్‌బాబు, రంగు మహేందర్, దైనంపల్లి నాగరాజు పాల్గొన్నారు.

### భారీ సంఖ్యలో తరలిరావాలి

దామెర: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలాలని పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ముదిగొండ కృష్ణమూర్తి కోరారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదని, రైతు బంధు ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఆటోకార్మికుల పొట్టకొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. మాజీ సర్పంచ్ గోవిందు అశోక్, దండు రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నేతలు

## ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి

శాయంపేట: బీఆర్ఎస్ రజతోత్సవ సభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా కోకన్వీనర్ పాడిశెట్టి గణేశ్, మండల అధ్యక్షుడు ఇమ్మిడిశెట్టి రవీందర్ పిలుపునిచ్చారు. శాయంపేటలో శుక్రవారం విలేకరుల సమావేశం వారు మాట్లాడుతూ కేసీఆర్ ఎజెండాలోనే పనిచేస్తామన్నారు. బలిజే నర్సింహారాములు, గజ్జి శంకర్, నాగరాజు, బేరుగు తరుణ్‌గోపి, రాజ్‌మహ్మద్ ఉన్నారు.



పరకాల: ఆహ్వానిస్తున్న సాయితిరుపతిరెడ్డి, నాయకులు



ఆత్మకూరు : పెద్దాపురంలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు



శాయంపేట: సభ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నేతలు

## ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 25: కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే డిమాండ్ చేశారు. ఛత్తీస్‌గఢ్ – తెలంగాణ సరిహద్దులోని పూసురు కర్రెగుట్టల్లో మూడు రోజులుగా వేలాది మంది పోలీస్ బలగాలను మోహరించి కొనసాగిస్తున్న కాల్పులను ఆపాలని కోరారు. శుక్రవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజాస్వామిక, రాజ్యాంగ అమలు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు కొనసాగించాలన్నారు. పౌరహక్కుల సంఘం నాయకుడు పి.రమేశ్‌చందర్, మానవహక్కుల వేదిక నాయకుడు బాదావత్ రాజు, టీపీఎఫ్ జే కుమారస్వామి, సీఎంఎస్ కే కళావతి, ఏబీఎంఎస్ శాంత, పీడీఎం క్రాంతి, విరసం కోడం కుమార్, న్యూడెమోక్రసీ రాచర్ల బాలరాజు, సోషల్ సైంటిస్ట్ ఎం ప్రవీణ్‌కుమార్, డీఎస్‌ఏ హనుమకొండ జిల్లా కన్వీనర్ ఎంవీ శివ, విరసం ఎం.కుమారస్వామి, కేఎన్‌పీఎస్ ఎం.యాకుబ్, ఎన్డీ జీ దయాకర్, సీఎల్‌సీ అమరేందర్, ప్రవీణ్, జయంత్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే

## ‘సుమతిరెడ్డి’లో శ్రీథమ్-2025 వేడుకలు



జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రిన్సిపాల్ రాజశ్రీరెడ్డి

హసన్‌పర్తి, ఏప్రిల్ 25: అనంతసాగర్ శివారులోని సుమతిరెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో శ్రీథమ్–2025 వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకలను ఎస్సార్‌యూ చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి, ప్రిన్సిపాల్ రాజశ్రీరెడ్డి హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వరదారెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతీ సంప్రదాలయాలు తెలుసుకొని, క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ప్రిన్సిపాల్ రాజశ్రీరెడ్డి మాట్లాడుతూ భారతదేశం సంప్రదాయాలకు పుట్టినిల్లు వంటిదన్నారు. తెలంగాణ బతుకమ్మ ఆటలు, బోనాలు, కోలాటాలు, ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. వివిధ విభాగాధిపతులు కే మహేందర్, ఈ సుదర్శన్, ఎస్ శ్రీవాణీ, ఏవో వేణుగోపాలస్వామి పాల్గొన్నారు.

# బోడగుట్టలో బడిబాట ర్యాలీ



ర్యాలీలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు

కాజీపేట, ఏప్రిల్ 25: కాజీపేట పట్టణం 47వ డివిజన్ పరిధిలోని బోడగుట్టలో శుక్రవారం బడిబాట ర్యాలీ నిర్వహించారు. పలు కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. హెచ్‌ఎం యశోధర మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవం గల ఉపాధ్యాయులతో ప్రశాంత వాతావరణంలో ఒత్తిడిలేని విద్యా బోధన ఉంటుందని తెలిపారు. ప్రతి విద్యార్థికి ఏడాదికి రెండు జతల ఉచిత స్కూల్ యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు అందిస్తారని వివరించారు. ఉపాధ్యాయులు సీహెచ్ నితిన్, అంగన్‌వాడీ టీచర్ సత్యమ్మ, అఫ్జల్, రాజిరెడ్డి, కుమార్, కవిత, మీనాక్షి, రాజమణి, సుజాత, నక్షత్ర, సుభాషిణి, చైత్ర పాల్గొన్నారు.



పాల్గొన్న దివంగత జర్నలిస్టుల ఫ్యామిలీ వెల్ఫేర్ సొసైటీ నాయకులు

## దివంగత జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవాలి

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 25: మృతిచెందిన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని దివంగత జర్నలిస్టుల ఫ్యామిలీ వెల్ఫేర్ సొసైటీ నాయకులు కోరారు. గురువారం గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ దివంగత ఎం.సుధాకర్‌రావు ప్రాంగణంలో క్యాతం విజయ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఐజేయూ నాయకుడు దాసరి కృష్ణారెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. దివంగత జర్నలిస్టు కుటుంబ సభ్యులకు మీడియా అకాడమీ ద్వారా పెన్షన్ సౌకర్యంతోపాటు రూ.లక్ష ఆర్థిక సాయాన్ని అందేలా కృషి చేస్తామన్నారు. దివంగత జర్నలిస్టు కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం పలు తీర్మానాలు చేశారు. నూతన అధ్యక్షురాలిగా బి.సమంతకుమారి, ఉపాధ్యక్షులుగా పోలు దేవకి, ప్రధాన కార్యదర్శిగా చిర్ర మానస, సహాయ కార్యదర్శి ఎండీ ఆర్షియా తబసుమ్, కోశాధికారిగా క్యాతం విజయ, కార్యవర్గ సభ్యులు హెచ్.రజిత, వాడపల్లి కస్తూరి, ఆరూరి రాజేశ్వరి, బంక రమ, కే.సుహాసిని, బి.వసుమతిని ఎన్నుకున్నారు.

## సివిల్స్ ర్యాంకర్ హరిప్రసాద్‌కు సత్కారం

హనుమకొండ, ఏప్రిల్ 25: ఇటీవల వెలువడిన సివిల్స్ ఫలితాల్లో 255వ ర్యాంకు సాధించిన పోతరాజు హరిప్రసాద్ గురువారం తాను విద్యాభ్యాసం చేసిన ఆర్యభట్ట హైస్కూల్‌ను సందర్శించారు. పాఠశాల యాజమాన్యం అతడిని ఘనంగా సత్కరించారు. ఐఐటీ జేఈఈ అడ్వాన్స్‌లో ఆల్ ఇండియా 72వ ర్యాంకు సాధించి ఐఐటీ బాంబేలో కంప్యూటర్ సైన్స్ పూర్తి చేశారు. మూడేళ్లు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేసి సివిల్స్‌పై మక్కువతో యూపీఎస్సీ 2024లో 255వ ర్యాంకు సాధించారు. స్కూల్‌తో తన జ్ఞాపకాలను పంచుకున్నారు. ఆర్యభట్ట పాఠశాల చైర్మన్ నరేష్‌చంద్ర భరత్, ప్రిన్సిపాల్ వీణభరత్, విక్రాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సత్కరిస్తున్న స్కూల్ యాజమాన్యం

# ప్రజాసంఘాల కొవ్వొత్తుల ర్యాలీ

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 25: కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గంలో హిందూ టూరిస్టులపై జరిగిన అమానుషకాండకు నిరసనగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండ చౌరస్తాలో కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వర్తించి అమరులకు నివాళి అర్పించారు. అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్‌శర్మ, గోపు సారయ్య, బోడ డిన్నా, ప్రభాకర్, దయానంద్, హరిసింగ్, ఆజాద్‌సింగ్ పాల్గొన్నారు.

### ధర్మసాగర్‌లో ముస్లింల ర్యాలీ

ధర్మసాగర్: పహల్గామ్‌లో ఉగ్రదాడులకు నిరసనగా శుక్రవారం మండల కేంద్రంలో జామియా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో మజీద్ నుంచి తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ తీశారు. తెలంగాణ అమరుల స్తూపం వద్ద అమరులైన టూరిస్టులకు నివాళులు అర్పించారు. మజీద్ కమిటీ సభ్యులు యాసీన్ మియా, చోటు, సలీం, యాకూబ్‌లాల్ పాల్గొన్నారు.

### ‘దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం’

నయీంనగర్ : కాశ్మీర్‌లో పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చివేయడాన్ని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ పాలక మండలి సభ్యులు, ఉద్యోగులు, ప్రతినిధులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం రాంనగర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సంస్థ అధ్యక్షురాలు అనిశెట్టి రజిత హాజరై మాట్లాడారు. కేంద్రం ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సర్వోదయ సంస్థ కార్యదర్శి పల్లెపాడు దామోదర్, మనోహర్‌రావు, భాస్కర్, సాంబరావు, కవిరాజ్, ఇందిరా, సతీశ్, జ్యోత్స్న, అక్తర్, అనిత, మంజుల పాల్గొన్నారు.



హనుమకొండ చౌరస్తా: ర్యాలీలో గంగు ఉపేంద్రశర్మ



ధర్మసాగర్: ర్యాలీ తీసిన జామియా మజీద్ కమిటీ సభ్యులు

# పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 25: రాష్ట్రంలో 12 వర్సిటీల్లో పనిచేస్తున్న 900 మంది పార్ట్ టైమ్ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని ఐదో రోజు కేయూ పరిపాలన భవనం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. పార్ట్‌టైమ్ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు వై.రాంబాబు మాట్లాడుతూ పార్ట్‌టైమ్ అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, మినిమం టైంస్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్ట్ టైం అధ్యాపకుల జనరల్ సెక్రెటరీ నరేందర్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీల్లో చేపట్టే అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల్లో పార్ట్‌టైమ్ అధ్యాపకులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. దేవోజీనాయక్, మోహన్, ప్రగతి, వినోద, భాగ్యమ్మ, మయూరి, సరిత, జోత్స్న, శేషు, శ్యామ్, సుందరచారి, శ్రీకాంత్, ప్రసన్న, రమేశ్, సదానందం, లక్ష్మణ్, ప్రభాకర్, సంజీవ్, విజయ్‌కుమార్, మాధవి, నాగేశ్వరరావు, ఏ.కుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శీను

## ఉపాధి కూలీలకు అధిక వేతనం అందేలా చూడాలి

పరకాల, ఏప్రిల్ 25: ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు అధిక వేతనం అందేలా చూడాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శీను అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన పరకాల, నడికూడ, కమలాపూర్ మండలాల ఎంపీడీఓలు, ఏపీఓలు, ఈసీలు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుంచి నూతన ఆర్థిక సంవత్సరం ప్రారంభమైనందున జాబ్‌కార్డు గల ప్రతి ఒక్కరికీ పని చూపించాలని, రోజూ రూ.307 పొందేలా పని చేయించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పని ప్రదేశంలో మస్టర్ ప్రకారం ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా అటెండెన్స్ నమోదు చేస్తున్నారా? లేదా? అని వారానికోసారి తప్పనిసరిగా పరిశీలించాలని చెప్పారు. టెక్నికల్ అసిస్టెంట్లు పని ప్రారంభం రోజు వెళ్లి కొలతలు చూసి, చివరి రోజు జరిగిన మొత్తం పని కొలతలు తీసుకుని అదేరోజు రికార్డు చేసి మండల కంప్యూటర్ సెంటర్‌లో అప్పగించాలన్నారు. ఇంజినీరింగ్ కన్సల్టెంట్ కొలతలు చేసిన పనికి తగ్గట్టుగా చేశారా? లేదా? స్క్రూట్నీ చేయాలని, ఏపీఓలు కూడా రోజూ ఏదో ఒక గ్రామంలో పని ప్రదేశాన్ని తనిఖీ చేయాలని సూచించారు. కంప్యూటర్ ఆపరేటర్లు ఏ రోజు అందిన ఎంబీలకు అదే రోజు చెల్లింపులు చేయాలన్నారు. అదనపు డీఆర్‌డీవో శ్రీనివాస్ రావు, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, కమలాపూర్, నడికుడ ఎంపీడీఓలు గుండె బాబు, గజ్జెల విమల, ఏపీఓలు ఇందిర, విద్యాపతి, రమేశ్ పాల్గొన్నారు.

## నాలుగు బార్లకు నోటిఫికేషన్ జారీ

సుబేదారి, ఏప్రిల్ 3: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలో రెన్యూవల్ కాని నాలుగు బార్లకు మళ్లీ లైసెన్సులు జారీ చేయడానికి ఆసక్తి ఉన్నవారు ఈనెల 26వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని వరంగల్ అర్బన్ జిల్లా ఎక్సైజ్ అధికారి కే చంద్రశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. 21 ఏళ్లు నిండిన వ్యక్తి తన పేర ఎన్ని దరఖాస్తులైనా చేయవచ్చు, ప్రతి దరఖాస్తుకు రూ.లక్ష ఫీజు జిల్లా ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వరంగల్ అర్బన్ పేరుతో బ్యాంకులో డీడీ లేదా చలాన్ తీయాలని, డబ్బులు తిరిగి ఇవ్వబడవని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కార్యాలయంలోని జిల్లా ఎక్సైజ్‌శాఖ కార్యాలయం, కాజీపేట దర్గా రోడ్డులోని ఎక్సైజ్‌శాఖ వరంగల్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం, హైదరాబాద్ నాంపల్లి ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయం మూడు చోట్ల ఎక్కడైనా అందజేయవచ్చని వివరించారు. ఈనెల 29న కలెక్టర్ ఆధ్వర్యంలో డ్రా ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన వారు 90రోజుల్లో ఎక్సైజ్ శాఖకు బార్ టాక్స్ రూ.11లక్షలు చెల్లించాలని తెలిపారు. వివరాలకు 0870–2577502 లేదా 8712659019, 8712659022 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## ఆర్థికసాయం అందజేత



చెక్కు అందజేస్తున్న సంఘ సభ్యులు

మడికొండ, ఏప్రిల్ 25: ఖిలావరంగల్ మండలం తిమ్మాపురంలో శ్రీ జన చైతన్య పురుషుల పొదుపు సంఘం సభ్యుడు శ్రీరాయి వెంకటరమణ ఇటీవల మరణించగా నామిని రాయివాణికి సంఘ సభ్యులు రూ.80వేల చెక్కు అందజేశారు. అధ్యక్షుడు రంజిత్, సభ్యులు శ్యామ్, మధుకర్, సూరయ్య, విజేందర్, శ్రీనివాస్, వెంకటస్వామి, రమేశ్, వెంకటేశ్వర్లు, దేవేందర్, భిక్షపతి, సుమన్, రాము పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాయిని

న్యూశాయంపేట, ఏప్రిల్ 25 : నగరంలోని 31వ డివిజన్ సూర్జిత్‌నగర్ కాలనీలో సీసీ రోడ్లు, డ్రెయినేజీ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శుక్రవారం ఎంపీ నిధులు రూ.30లక్షలు, ఎమ్మెల్యే నిధులు రూ.70లక్షలు మంజూరు కాగా మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖడే, స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని డివిజన్ల సమగ్ర అభివృద్ధే లక్ష్యమని అన్నారు. మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్‌రావు, శివశంకర్ పాల్గొన్నారు.

## దంపతుల అదృశ్యం



సందీప్‌కుమార్ – మానస దంపతులు (ఫైల్)

కాజీపేట, ఏప్రిల్ 25 : దంపతులు అదృశ్యమైనట్లు కాజీపేట పోలీస్ స్టేషన్‌లో గురువారం రాత్రి కేసు నమోదైంది. సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని జవహర్ కాలనీకి చెందిన దంపతులు అయిత సందీప్‌కుమార్(44), అయిత మానస(40) ఈనెల 21న ఉదయం ఇంటి నుంచి యాక్టివాపై బయటికి వెళ్లారు. గురువారం రాత్రి వరకు వారు ఇంటికి చేరుకోలేదు. ఆచూకీ కోసం బంధువులు వెతకగా యాక్టివా మాత్రం వడ్డేపల్లి చెరువు సమీపంలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సందీప్ కుమార్ తండ్రి సంపత్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, ఎస్సై నవీన్‌కుమార్‌తో దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## వాహనదారుల కోసం నీడ తెరల ఏర్పాటు



అదాలత్ సెంటర్‌లో నీడతెరలను పరిశీలిస్తున్న మేయర్ సుధారాణి

వరంగల్, ఏప్రిల్ 25: వరంగల్ మహానగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వాహనదారుల కోసం నీడ తెరల ఏర్పాటు చేస్తున్నట్లు మేయర్ గుండు సుధారాణి తెలిపారు. హనుమకొండ అదాలత్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన నీడతెరలను శుక్రవారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఎండలు పెరుగుతున్నందున ప్రజల కోసం నగరంలోని సిగ్నళ్ల వద్ద నీడ తెరలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈఈ రవికుమార్, డీఈ సురాజ్‌కుమార్, కార్తీక్‌రెడ్డి, ఏఈ హరికుమార్ పాల్గొన్నారు.

## సీపీఐ 8వ మండల మహాసభ కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

భీమదేవరపల్లి, ఏప్రిల్ 25: మండలంలోని ముల్కనూరులో శుక్రవారం సీపీఐ 8వ మండల మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి అదరి శ్రీనివాస్ మాట్లాడుతూ వచ్చేనెల 5వ తేదీన మండలంలోని ముల్కనూరులో సీపీఐ మండల మహాసభలు జరుగుతాయని తెలిపారు. భూపోరాటంలో పాల్గొన్న వారందరితోపాటు అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్‌ను అమలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు మంచాల రమాదేవి, నాయకులు కొంగల రాంచంద్రారెడ్డి, అదరి రమేశ్, సన్నీల్ల రవి, మార్పు కృష్ణారెడ్డి, సుంచు కుమారస్వామి పాల్గొన్నారు.



జెండా ఊపి ప్రారంభిస్తున్న మదన్‌మోహన్

## మలేరియాను నిర్మూలించాలి

**అదనపు జిల్లా వైద్య ఆరోగ్యాధికారి మదన్‌మోహన్**

నయీంనగర్, ఏప్రిల్ 25: మలేరియా నివారణపై అవగాహన కల్పించి మలేరియాను నిర్మూలించాలని అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మదన్‌మోహన్ అన్నారు. నేడు ప్రపంచ ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని వడ్డేపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన హాజరై జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో మలేరియాను తగ్గించడంలో గణనీయమైన ప్రగతి సాధించిందని తెలిపారు. మల్లిక, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్, మస్తాన్, గోవర్ధన్, రమేశ్, జ్యోతి, శిరీష్, సుమన్ పాల్గొన్నారు.

## పాలకుల విధానాలే కాంట్రాక్టు అధ్యాపకులకు శాపం

**ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి**

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 25: పాలకుల విధానాలే యూనివర్సిటీల్లోని కాంట్రాక్ట్ అధ్యాపకులకు శాపంగా మారాయని ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి అన్నారు. కేయూ కాంట్రాక్ట్ అధ్యాపకులు చేస్తున్న సమ్మె ఏడో రోజుకు చేరింది. సంఘీభావం తెలియజేసిన తుమ్మల పాపిరెడ్డి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన యూనివర్సిటీలు రోజురోజుకూ సంక్షోభంలో కూరుకుపోతున్నాయని తెలిపారు. కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్‌రై చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ మద్దతు తెలిపారు.